

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అంతర్జాతీయ స్థాయిలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి



: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

04-07-2025 శుక్రవారం


## తండ్రిని పరామర్శించిన కవిత

**తెలంగాణ** బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. రెండు రోజులుగా జ్వరం, నీరసం వంటి లక్షణాలతో బాధపడుతున్న కేసీఆర్‌ను కుటుంబ సభ్యులు జూలై 3వ తేదీ సాయంత్రం హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన వైద్యులు ప్రాథమికంగా కొన్ని ఆరోగ్య సమస్యలు గుర్తించారని తెలిపారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల ప్రకటన గత రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో, ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచన మేరకు ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వైద్యులు కేసీఆర్ కు పలు పరీక్షలు నిర్వహించారు. ఆయన ఆరోగ్యంపై నిన్న రాత్రి యశోద ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ విడుదల చేశాయి. ప్రాథమిక పరీక్షల్లో రక్తంలో షుగర్ స్థాయిలు అధికంగా, సోడియం లెవెల్స్ తక్కువగా ఉన్నట్టు తేలిందని బులెటిన్‌లో పేర్కొన్నారు. షుగర్, సోడియం సాధారణ స్థితికి వచ్చే వరకు కేసీఆర్ వైద్యుల పర్యవేక్షణలో ఉంటారని డాక్టర్ ఎంవీ రావు తెలిపారు. కుటుంబ సభ్యుల పరామర్శ కేసీఆర్ ఆరోగ్యంపై కుటుంబ సభ్యుల పరామర్శ కేసీఆర్ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆసుపత్రికి వెళ్లి తండ్రిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకుంటున్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం మహేశ్వరం ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ ని నిర్మిస్తూ రానున్న కాలంలో ప్రపంచంలోనే 4వ నగరంగా అంతర్జాతీయ ప్రమాణాలతో మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతంలో నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి తెలియజేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఇండస్ట్రీయల్ పార్కులో మలబార్ జేమ్స్ జువెలరీ తయారీ యూనిట్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి శ్రీధరాబాబుతో కలిసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ, ఫార్మా తదితర రంగాల మాదిరిగానే తయారీ రంగంలోనూ తెలంగాణను హబ్ మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, అందుకు అనుగుణంగా హైదరాబాద్ శివార్లలో ఎలక్ట్రానిక్ క్లస్టర్, మహేశ్వరంలో జువెలరీ తయారీ యూనిట్లు, జహీరాబాద్ ఈవీఅండ్ డిఫెన్స్ హబ్కు చర్యలు తీసుకుం టున్నామని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా ప్రగతిపథంలో దూసుకెళ్తున్నామని, తెలంగాణ పరిశ్రమల కంటే ముందుకు వాటికి అవసరమైన ఏకో సిస్టమ్ ను నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దుతున్నామని, అది ఇదే ప్రాంతంలో ఉందని, హైదరాబాద్ నగరం ప్రపంచంలోనే పెద్ద నగరంగా అవతరిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరం చుట్టుపక్కల పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, వాటి పెట్టుబడులకు రక్షణ కల్పిస్తామని, లాభదాయకంగా ఉండే పరిశ్రమలను పారిశ్రామికవేత్తలు ఈ రాష్ట్రానికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. 202324 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ద్వితీయ రంగంలో (మ్యాన్యుఫ్యాక్చరింగ్, కన్స్ట్రక్షన్స్, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా) వృద్ధి రేటు 9.6 శాతం, అదే జాతీయ సగటు 8.3 శాతం మాత్రమేనని ఆయన అన్నారు. ఈ మలబార్ జేమ్స్ అండ్ జువెలరీ సంస్థ ముందుకు వెళుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ముందంజలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు మాట్లాడుతూ ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన మలబార్ జేమ్స్ అండ్ జువెలరీ తయారీ యూనిట్ ఈ ప్రాంతానికి రావడం తమకెంతో ఆనందంగా ఉందని, ప్రారంభించుకున్న మలబార్ తయారీ యూనిట్ తెలంగాణను తయారీ రంగంలో హబ్ అభివృద్ధికి దిక్సూచిగా తీర్చిదిద్దుతుందని ఆయన విశ్వసించారు. తెలంగాణలో ఫర్నీచర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఈ సంస్థ ముందుకు రావాలని, ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహకరిస్తామని ఆయన తెలియజేశారు. తెలంగాణ యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఇలాంటి సంస్థలు చేతులు కలపాలని ఆయన కోరారు. 2035 నాటికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ ఎకనామిగా తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.

## హ్యామ్ రోడ్లపై అపోహలు వద్దు.. టోల్ వసూల్ ఉండదు

**హైదరాబాద్:** తెలంగాణలో కొత్తగా చేపడుతున్న హ్యామ్ రోడ్లకు సంబంధించి ఎలాంటి అపోహలు వద్దని టోల్ వసూల్ లాంటి ది ఏమి లేదని రోడ్లుభవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం హైదరా బాద్లో మీడియాతో మాట్లాడుతూ హ్యామ్ రోడ్లపై సిఎం రేవంత్రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని, కేబినెట్లో 5,190 కి.మి.ల నిడివితో రోడ్లు వేయడానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎ క్కువ ట్రాఫిక్ ఉన్న అవసరం ఉన్న చోట 14 ప్యాకేజీల్లో ఆగ స్టు చివరి నాటికి టెం డర్ కాల్ ఫర్ చేసేలా ప్రయత్నం చేస్తు న్నామని ఆయన వివరంచారు. సిఎం రేవంత్ రెడ్డి ఫైనల్ చేయగానే సెప్టెంబర్ నాటికి పనులు స్టార్ట్ చేసే అవకాశం ఉందని కొమటిరెడ్డి తెలిపారు. డిసెంబర్ జనవరి లో సెకండ్ ఫేజ్ కూడా స్టార్ట్ చేస్తామని ప్రకటించారు. ఆర్ అండ్ బి శాఖ రోల్ మోడల్ గా నిలవనుంది. సిఎంతో మాట్లాడి ఆర్ అండ్ బి లో ఎన్నడూ లేని విధంగా ప్రమోషన్స్, పోస్టింగ్స్ ఇచ్చా మని తెలిపారు.డి.ఈ నుండి ఈ.ఈ లుగా 72 మందికి ప్ర మోషన్ ఇచ్చాం. 64 మందికి ఆల్రెడీ పోస్టింగ్స్ ఇచ్చాంఈ. ఈ ల నుండి ఎస్.ఈలు 29 మంది ప్రమోషన్, పోస్టి ంగ్స్ కొత్తగా ఏ. ఈ లు 181 మందినీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వా రా రిక్రూట్ చేసుకున్నాం. డిపార్ట్మెంట్ బలోపేతం పై చర్చిం చడం జరిగింది. అందరూ బాగా పని చేయాలని ఇవాళ దిశాని ర్దేశం చేశాను. మెయింటెన్స్ ఆఫ్ రోడ్స్పై డిస్కస్ చేశాం. వాన కాలం సీజన్ కు అలెర్ట్ గా ఉండా లని బ్రిడ్జి, కల్వర్టులు వద్ద అ ప్రమత్తంగా ఉండాలని ఆదేశిం చాను. క్షేత్ర స్థాయి పరిశీలన చే యా లని ఆదేశించాను రోడ్ ప్యాచ్ వర్క్ల కోసం ఈనెలలో 140 కోట్లు రిలీజ్ చేస్తామని మంత్రి తెలిపారు.ఈ.ఈ.ఎస్.ఈ లతో రాష్ట్రంలోని ప్రతి రోడ్ గురి ంచి సుదీర్ఘంగా చర్చించామని అన్నారు.రీజనల్ రింగ్ రోడ్డు కోసం ముఖ్యమంత్రితో కల్సి వెళ్లి ప్రధాని మోడీ, కేంద్రమంత్రి నితినడ్కరీనీ కలుస్తాం. రీజనల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్, చుట్టుపక్కల ముఖ చిత్రమే మారబోతోందని ఆశాభావం వ్యక్తంచేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కొమటిరెడ్డి కోరారు. కేసీఆర్ వస్తే అన్ని అంశాలపై చర్చ జరుపుతామని ఆయన అన్నారు. హరీశ్రావు, కెటిఆర్లతో మాకు సంబంధం లేదని అన్నారు. వాళ్ల లెక్కలోకి రారు. కెసిఆర్ మేం ఉద్యమంలో పనిచేశామని ఆయన తెలిపారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే హరీశ్రావు ఉత్తి ఎమ్మెల్యే అని ఆయన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదని అన్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వచ్చి మా తప్పు ఒప్పులు చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నిలదీశారు.



## దుర్గమ్మకు వెండి పట్టీల కానుక

**ఇంద్రకీలాద్రి (విజయవాడ):** దుర్గమ్మకు పలువురు భక్తబృందాల వారు గురువారం ఆషాడం సారెను సమర్పించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అన్న ప్రసాదాలు అందించారు. శుక్రవారం నాడు గురుపూర్ణిమ సందర్భంగా పెద్ద ఎత్తున దుర్గమ్మవారి దర్శనానికి భక్తులు వచ్చే అవకాశమున్నందున అంతరాలయ, విఐపి దర్శనాల రద్దు యోచన చేస్తున్నట్లు ఇఓ తెలిపారు. శాకంబరి ఉత్సవాల ముగింపు ఈనెల 10 న జరిగే వరకు ఈ రద్దీ వుంటుందని భావిస్తున్నామన్నారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహిస్తున్న పోరంకిలోని వేదపాఠశాలను ఇఓ వికె శీనా నాయక్ గురువారం పరిశీలించారు. గతనెలలో తాను చేసిన పరిశీలన సందర్భంగా చెప్పిన పనుల స్థితి గురించి విచారించారు. మరుగుదొడ్ల రిపేర్, ఆర్వోప్లాంట్, కిటికీల రిపేర్లు పూర్తయ్యాయయని ఉపాధ్యాయులు ఇఓకు తెలిపారు. విద్యార్థులకు ఆటమైదానంలో కలుపు మొక్కలు తొలగింపు, బిల్డింగ్ స్లాబ్ రిపేర్లు త్వర గా పూర్తి చేయాలని ఇఓ ఆదేశించారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వేదపండితులు, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మాజీ మంత్రి సిద్దా రాఘవరావు గురువారం రు1లక్ష 1 వెయ్యిలను విరాళంగా ఈఓకు అందించారు. శిద్దారాఘవరావు దంపతులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు.



## ఐటి కారిడార్ లో బోనాల జాతర

**హైదరాబాద్ :** తెలంగాణ సాంప్రదాయాలకు ఆధునికతను మేళవిస్తూ, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీహబ్ వేదికగా తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ బోనాలు 2025 పోస్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటా టీటా గ్లోబల్ అధ్యక్షుడు సందీప్ కుమార్ మక్తాలా, బోనాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ యేడాది ఐటీ బోనాలు వేడుకలు, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ భాగస్వామ్యంలో నిర్వహించ నున్నాడు. నంద భుదిశ్వా సందీప్ మామ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి. హరి కృష్ణకు సంస్కృతి పరిరక్షణలో అందిస్తున్న అప్రతిహత మద్దతుకు హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఐటి కారిడార్ లో బోనాల జాతర

మంత్రి శ్రీధరాబాబు ఆషాఢ మాసం రెండో ఆదివారం, జూలై 6న జరగనున్న ఈ ఐటీ బోనాలు సంప్రదాయం నిలిపే ఈ వేడుకలు ఎంతో గొప్పవని, టీటా ద్వారా ఈ సంస్క ృతి ఆధారిత కదలిక ఐటీ కారిడార్లో నిలబెట్టడం అభినందనీయమని మంత్రి శ్రీధరాబాబు ప్రశంసించారు. ఈ సంవత్సరం వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా, శిల్పకళావేదిక నుంచి చిన్న పెద్దమ్మ దేవస్థానానికి భారీ ఊరేగింపు నిర్వహించనున్నారు. ఈ ఊరేగింపు ప్రారంభానికి ముందు సందీప్ ముక్తాలా కుటుంబం, అమ్మవారికి చీరెసారెలతో, ఒడి బియ్యాన్ని సమర్పించి ప్రత్యేక సంప్రదాయ పూజ నిర్వహిస్తారు. భక్తితోపాటు సంగీతం, సంప్రదాయం, ఐక్యత నిండిన ఈ ప్రదర్శన ఉద్యోగులకు ఓ సాంస్క ృతిక పండుగను రుచి చూపించనుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్య క్రమంలో భాగ్యలక్ష్మి వాకిటీ, శ్రీనివాస్ మారి, హరిని గోలీ, యామిని, మనసా, దినేష్, కీర్తన్, ప్రణీత్, వెంకట్ బూర వంటి బోనాల కమిటీ సభులు పాల్గొన్నారు.

## తప్పకుండా సీఎం అవుతా

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కావడమే తన అంతిమ లక్ష్యమని, ఇందుకోసం పదేళ్లు పట్టినా, ఇరవై ఏళ్లు పట్టినా ఆ ఆశయాన్ని నెరవేర్చుకుంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కవిత ఈ కీలక విషయాలను వెల్లడించారు. తాను కొత్త పార్టీ పెట్టే ప్రసక్తే లేదని, బీఆర్ఎస్ తన పార్టీ అని స్పష్టం చేస్తూనే, పార్టీలోని ప్రస్తుత అంతర్గత పరిస్థితులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే తన ఆసక్తిని కూడా ఆమె బయటపెట్టారు. ఇది తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.పార్టీలో ెదెయ్యాల ప్రస్తావన, అసంతృప్తి వెల్లడి ప్రస్తుతం పార్టీలో నెలకొన్న పరిస్థితులపై కవిత తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, పార్టీ అధినేతమనుగడ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. కొందరి స్వార్థం వల్లే పార్టీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని ఆమె ఆరోపిం చారు. నిజామాబాద్ ఎంపీగా తన ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేల సహకార లోపమే ప్రధాన కారణమని కవిత బల్లగుద్ది చెప్పారు. కష్టకాలంలో, ముఖ్యంగా ఈడీ కేసుల సమయంలో పార్టీ నుంచి తనకు తగినంత మద్దతు లభించలేదని, ఈ నిర్లక్ష్యం తనను తీవ్రంగా బాధించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.


## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవార్డులు ప్రకటన

**విజయవాడ:** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రకటన ఉత్సాహనిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీ ఛాంబర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 పరిచయ కార్యక్రమంను విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే ఇండస్ట్రీస్ కి ప్రోత్సాహకాలు పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాబడిన కంపెనీలను గుర్తించి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అవార్డ్స్ ఇవ్వటం జరుగుతుందని మొత్తంగా 14 రంగాల్లో నామినేటెడ్ చేయటం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. మన రాష్ట్రం లో మెరుగైన వనరులు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడం పై ఛాంబర్ ఆఫ్ కామర్స్ దృష్టి లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నారు. పీ4 మోడల్ ద్వారా సామాన్యుడిని సైతం పైకి తేవాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ మన రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా హైదరాబాద్ ను గమనించవచ్చని మంత్రి అన్నారు.

>> 2

## ఇప్పటి నుంచి బైకర్లకు కూడా టోల్ చార్జీలు

**విజయవాడ :** రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని నిర్దిష్ట కార్యచరణ ప్రణాళికను అనుసరించి పూర్తి చేస్తామని ఎపి జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, మంచినీరందించే పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తు న్నామన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయ ంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ అడ్వైజర్ వెంక టేశ్వరరావు, ఈఎన్సీ నరసిం హామూర్తి, ఆయా ప్రాజెక్టుల సిఇలు, ఎస్ఇలు ఇతర ఉన్నతాధి కారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. గత ఐదేళ్లుఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైసిపి ప్రభుత్వం పట్టించుకో లేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. వంశధార నాగావళి, నాగావళి, చంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై సమీక్షించారు. హీరమండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్ 2, జంజ్యావతి రిజర్వాయర్ పనుల వేగవంతంపై చర్చిం చారు. ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ పూర్తిచేయడానికి ఉన్న అవాంతరాలపై సమీక్షలో చర్చించారు. 90శాతం పనులు పూ ర్తైన వంశధార స్టేజ్ 2, ఫేజ్2, తోటపల్లి పనులను గత ప్రభుత్వం గాలి కొదిలేయడం దుర్మార్గమన్నారు. వైకాపా గడిచిన ఐదేళ్లలో ఉత్త రాంధ్రకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. వంశధార నాగావళి, నాగా వళిచం పావతి అనుసంధానం బ్యాలెన్స్ పను లపై మంత్రి సమీక్షించారు. ప్రస్తుత స్థితి తులను అధి కారు లను అడిగి తెలుసు కున్నారు. హీర మండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్ 2, జంజా వతి రిజర్వాయర్ పనులు వేగవంతంపై వివరా లు అడి గారు జైకా నిధులతో నత్తనడకన సాగు తూ నిలి చిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పె ద్దం కలం, పెద్ద గడ్డ, వట్టిగెడ్డ, పూర్తిచేయ డాని కి ఉన్న అవాంతరాలపై ఆరా తీశారు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సొరంగాల్లో బెంచింగ్, లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.




## మెగా డీఎస్సీ విజయవంతంగా పూర్తి చేశామన్న..

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర** వ్యాప్తంగా ఎంతో ఉత్కంఠ కలిగించిన మెగా డీఎస్సీ పరీక్షల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారు అధికారికంగా ప్రకటించారు. కేవలం 23 రోజుల వ్యవధిలోనే పూర్తి ప్రక్రియను సజావుగా నిర్వహించామని, ఇది పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ కుట్రలు ఫలించలేదని లోకేశ్ ధ్వజమెత్తు ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వైసీపీ తీవ్రంగా కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. మొత్తం 31 కోర్టు కేసులు వేసి ప్రక్రియను నిలిపివేయాలని చూసినప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి పారదర్శకంగా, నిష్పాక్షికంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అధికార పక్షం ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిలిపేసే కుట్రలతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. అభ్యర్థుల భారీ స్పందన లోకేశ్ గారి ప్రకటనలో భాగం గా, మెగా డీఎస్సీకి అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. మొత్తం 3.36 లక్షల మంది అభ్యర్థులు 5.77 లక్షల దంఖాస్తులు చేయగా, వారిలో 92.9 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారని వెల్లడించారు. ఎస్సీ ఉప వర్గీకరణ, స్పోర్ట్స్ కోటా వంటి అన్ని నిబంధనలను పక్కాగా అమలు చేశామని ఆయన పేర్కొన్నారు. అధికా రులకు అభినందనలు లోకేశ్ పేర్కొన్నట్లుగా, ఈ మెగా డీఎస్సీ ప్రక్రి యను విజయవంతం చేసిన విద్యాశాఖ అధికారులందరికీ ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తన అభినందనలు తెలిపారు. ఇప్పటికే ప్రాథమిక కీని విడుదల చేశామని, అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత త్వరలోనే తుది కీని కూడా విడుదల చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ మెగా డీఎస్సీ ప్రక్రియను విజయవంతం చేసిన విద్యాశాఖ అధికారులందరికీ ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తన అభినందనలు తెలిపారు. ఇప్పటికే ప్రాథమిక కీని విడుదల చేశామని, అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను విడుదల చేశామని, అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత త్వరలోనే కూడా విడుదల చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## బనకచర్ల ప్రాజెక్టు పై చంద్రబాబు అభిప్రాయం




**బనకచర్ల ప్రాజెక్టు** ఎవరికీ నష్టం కలిగించదని చంద్రబాబు స్పష్టం చేశారు. కుప్పంలో టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం పార్టీ, కేడర్‌తో ఇంటింటికీ అభివృద్ధి పథకాలు వివరించనుంది. ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవార్డులు ప్రకటన

>> గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలకు 12 రంగాల్లో 15 అవార్డులను అందించనున్నారని వివరించారు. ప్రభుత్వానికి, మలకు మధ్య వారధిలా ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ పనిచేస్తుందన్నారు. మన రాష్ట్రంలో 13 పోర్ట్స్ అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వె ళుతున్నార న్నారు. డబల్ ఇంజన్ సర్కార్ కాదు ఫోర్ ఇంజన్ సర్కార్ మన రాష్ట్రంలో ఉందని, టర్బో ఇంజన్ రూపం లో చంద్రబాబు, లోకేష్, పవన్, బీజేపీలు లాంటి ఫోర్ ఇంజన్ లు కలిగి ఉన్నాయని ఇక అభివృద్ధిలో వెనకడుగు వేసే ఉద్యోగస్తులకు కూడా అవార్డ్స్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులకు, పారిశ్రామిక వేత్తలకు మధ్య సత్సంబందాలు పెరుగుతాయని మంత్రి కొల్లు రవీంద్రఅభిప్రాయ పడ్డారు. సభలో తొలుత మంత్రి పార్థసారథి ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఆడియో విజువల్ (ఏవీ)ని విడుదల చేయగా, మంత్రి కొల్లు రవీంద్ర ఆవార్డుల బ్రోచర్ ను విడుదల చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అవార్డుల లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, కార్యదర్శి రా జశేఖర్లు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో రిజిస్టర్ / పనిచేస్తు నామినేషన్లను జూలై 30 లోపు ధాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ల ధాఖలు కోసం వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు. విజేతలను ఈ ఏడాది ఆగస్టు 30న నిర్వహించే కా ర్యక్రమంలో అవార్డులతో సత్కరించనున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 9121221473, 9121221474, 9912092222 నెంబర్లను సంప్ర దించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



# మంగళగిరి నివాసానికి తన కుమారులతో చేరుకున్న పవన్

**ఆంధ్రప్రదేశ్** ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శుక్రవారం (జూలై 5) ప్రత్యేక దృశ్యంలో కనిపించారు. ఒకవైపు కుటుంబంతో సాన్నిహిత్యం పెంచుతూ తండ్రిగా తన బాధ్యతలను నిర్వర్తించగా, మరోవైపు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడానికి సిద్ధమయ్యారు. ఈ రెండు విభిన్నమైన పాత్రల్లో ఆయన సమతుల్యత చాటుకున్నారు. మంగళగిరి చేరిన పవన్ కుమారుల సమక్షంలో శుక్రవారం ఆయన తన పెద్ద కుమారుడు అకీరా నందన్, చిన్న కుమారుడు మార్క్ శంకర్‌లతో కలిసి మంగళగిరి లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పవన్ తన ఇద్దరు కుమారులతో కలిసి ఉన్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. అభిమానులు తండ్రీ తనయుల్లు అనే క్యాప్షన్‌తో ఈ ఫొటోను షేర్ చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సమయానంతరం అధికారిక కార్యకలాపాలకు పవన్ కుటుంబంతో కొంత సమయం గడిపిన అనంతరం పవన్ కల్యాణ్ తక్షణమే తన అధికారిక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. మంగళగిరిలో పార్టీ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో సమావేశమై పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అనం తరం ఆయన మార్కాపురం నియోజ కవర్గ పర్యటనకు బయలుదే రారు. మార్కాపురం పర్యట నలో కీలక కార్య క్రమం ఈ పర్యటనలో జలజీవన్ మిష న్‌లో భాగంగా రూ. 1,290 కోట్ల భారీ బడ్జె ట్‌తో నిర్మిం చనున్న తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన చేయను న్నారు. ఈ కార్యక్రమం తర్వా త ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నా రు. ఇందులో ప్రజలను ఉద్దేశించి ప్రసం గించి, తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, రాబోయే కార్యక్రమాలపై వివరాలు వెల్లడిం చనున్నారు.



# వ్యవసాయ శాఖలో అందుబాటులోకి వచ్చిన అజైల్ యాప్

**ఆంధ్రప్రదేశ్** వ్యవసాయ శాఖ కొత్తగా రూపొందించిన అగ్రి ఇన్పుట్ లైసెన్స్ ఇంజిన్ అందుబాటులోకి తీసు కుని వచ్చింది. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ రాజశేఖర్ ఈ విషయాన్ని మీడియా సమావేశంలో వివరిస్తూ ఈ యాప్ ద్వారా పల్నా డు జిల్లాకు చెందిన మహిళా డీలర్ కు ఎరువుల తయారీకి అవసరమైన తొలి డిజిటల్ లైసెన్స్ జారీ చేసినట్లు వివరించారు.. విత్తనాలు, ఎరు వులు, పురుగు మందులు వంటి ఇన్పుట్స్ వ్యాపా రానికి సంబంధించిన లైసెన్స్ కోసం అజైల్ ఫ్లాట్ ఫాంతప్పనిసరిగా వినియోగించాలని వ్యాపారులకు సూచించారు. ఇది సెంట్రలైజ్డ్ డిజిటల్ ఇన్పుట్ మేనేజ్మెంట్ సిస్టం అని వివరించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈయాప్ ద్వారా వచ్చే పర్యవేక్షక కార్యకలాపాలను, వ్యాపా రులు, రైతులకు అందుబాటులోకి వచ్చే సేవలను తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన డైరెక్టర్ శ్రీనివా సులు, రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపా ధ్యక్షుడు విజయ్కుమార్, వ్యవసాయ, ఉద్యాన వర్సిటీల వీసీలు శారదా జయలక్ష్మి, గోపాల్ త దితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ఆరోగ్యంపై క్లారిటీ ఇచ్చిన కేటీఆర్

**తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి:** యశోద ఆసుపత్రిలో చికిత్స, ఆరోగ్యం నిలకడ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) స్వల్ప అస్వస్థతతో హైదరాబాద్‌లోని ప్రముఖ యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందని , ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గా లతో పాటు, ఆయన తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రక టన బీఆర్ఎస్ శ్రేణులకు, ఆయన అభిమానులకు ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా రాష్ట్ర రాజకీ యాల్లో చురుకుగా పాల్గొంటున్న కేసీఆర్, ఇటీవల ఎన్నికల ఫలితా ల అనంతరం కొంత విరామం తీసుకున్న నేపథ్యంలో ఈ అస్వస్థత వార్త ప్రాధా న్యతను సంతరిం చుకుంది. పార్టీ శ్రేణులు, ప్రజలు ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన చెందకుండా ఉం డాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రి, కేటీఆర్ స్పష్టమైన ప్రకటనలు విడుదల చేశారు. కేసీఆర్ ఆసుపత్రిలో చేరికకు గల కారణాలు, వైద్య నివేదిక గత రెండు రోజులుగా స్వల్ప నీరసం, అలసటతో బాధపడు తున్న కేసీఆర్‌ను గురువారం సాయంత్రం సోమా జిగూడలోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఇది సాధారణ ఆరోగ్య తనిఖీలలో భాగంగానే జరిగిందని తొలుత భావించినా, ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచన మేరకు ఆసుపత్రిలో చేర్పించి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైన వివరాల ప్రకారం, కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్) స్థాయిలు అధికంగా, అలాగే సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ రెండు అంశాలు సాధారణంగా అలసట, నీరసానికి దారితీసే అవకాశం ఉంటుంది. ఆసుపత్రి వర్గాలు గురువారం రాత్రి విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో ఈ వివ రాలను స్పష్టంగా పేర్కొన్నాయి. చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకు కేసీఆర్ వైద్యుల పర్యవేక్షణలో ఆసుపత్రిలోనే



చికిత్స పొం దుతారని డాక్టర్ ఎంవీ రావు ఆ బులెటిన్‌లో వివ రించారు. నిరంతర పర్యవేక్షణలో ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని వైద్యులు భరోసా ఇచ్చారు. కేటీఆర్ స్పందన: ఆందోళన అవసరం లే దని విజ్ఞప్తి తండ్రి కేసీఆర్ ఆసుపత్రిలో చేరిన వార్త బయటకు రాగానే, ఆయన తన యుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా వెంటనే స్పందించారు. తన తండ్రి సాధారణ వైద్య పరీక్షల కోసమే ఆసుపత్రిలో చేరారని, ఆయన ఆరోగ్య సూచికలన్నీ (వైటల్స్) సాధారణంగానే ఉన్నాయని స్పష్టం చేశారు.

# పింగళి వెంకయ్య, స్వామి వివేకానంద వర్ధంతి: సీఎం చంద్రబాబు, లోకేశ్ నివాళులు

**చంద్రబాబు:** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గారు, ఆధ్యాత్మిక నేత స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారు వారిద్దరికీ ఘనంగా నివాళులర్పిం చారు. భారత దేశానికి ఎంతో గౌరవం తీసుకొచ్చిన ఈ ఇద్దరు మహనీయుల సేవలు మరువలేనివని వారిద్దరూ పేర్కొన్నారు. పింగళి వెంకయ్య గురిం చి సీఎం వ్యాఖ్యలు: భారత దేశ ఆత్మగౌం వానికి ప్రతీక అయిన జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య గొప్ప దేశభక్తుడని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. పింగళి నిస్వార్థ సేవల ను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద స్మరణలో ఆద ర్శబోధనలపై మంత్రి లోకేశ్ స్పందన: స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త, యువతకు మార్గ దర్శకుడని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. స్వామి వివేకానంద జీవితం, ఆత్మబలంతో కూడిన సందేశాలు ప్రతి యువకునికి మార్గదర్శనం చేస్తాయి. ప్రపంచ వేదికపై భారత ఆధ్యాత్మికత గొప్పద˝నాన్ని చాటిన మహోన్నత వ్య క్తిత్వం ఆయనది," అని అన్నారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొ న్నారు. భారత జాతికి ఆయన అందించిన సేవలు ఎనలేనివని అన్నారు. అలాగే, స్వామి వివేకానంద వర్ధంతి సందర్భం గా సీఎం చంద్రబాబు ఆయ నకు నివాళులు అర్పిం చారు. కేవలం కొద్దికాలంలోనే భారతీయ సంస్కృతి, ఆ ధ్యాత్మికత గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచె ప్పారని గుర్తుచేశారు. యువతలో స్ఫూర్తి నింపే ఆయన బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమని చంద్ర బాబు తన సందేశంలో పేర్కొన్నారు.



# భారత్‌లో మొట్టమొదటి యుపిఐ ఆధారిత బ్యాంక్

**భారత్‌లో** ఈ రోజుల్లో టెక్నాలజీ పెరిగిపోయింది. ఒకప్పుడు బ్యాంకులకు వెళ్లి పనులు చేసుకునే వారు నేడు ఇంట్లోనే ఉండి అన్ని పనులు చేసుకునే టెక్నాలజీ వచ్చేసింది. ఇక ప్రస్తుతం ఆన్‌లైన్ చెల్లింపుల పద్ధ తుల్లో సులభమైన మార్గాలు వచ్చాయి. దేశంలో యూపీఐ వ్యవస్థ ఎంతగానో విస్తరించింది. ప్రతి రోజు కోట్లాది రూపాయలు యూపీఐ లావాదేవీలు జరుగు తున్నాయి. దేశంలో యూపీఐ సేవలు వచ్చి న తర్వాత మరింత సులభం అయిపోయింది. ఇక దేశంలోని ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలను అందించాలనే ఉద్దేశంతో స్లైస్ బ్యాంక్ యుపిఐ ఆధారిత క్రెడిట్ కార్డును విడుదల చేసింది. దీని ద్వారా భారతదేశంలో బ్యాంకింగ్ విధానాన్ని మా ర్చాలని భావిస్తోంది. స్లైస్ + వినిలీనీతీ విలీనంతో విస్తరణ దిశగా భారతదేశంలోనే మొట్టమొదటి యూపీఐతో పనిచేసే భౌతిక బ్యాంక్ శాఖను, ఎటిఎం ను ప్రారంభించింది. వేగంగా బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. స్లైస్ సూపర్ కార్డ్ పేరుతో విడుదల చేసిన ఈ యూపీఐ క్రెడిట్ కార్డు ద్వారా వినియోగదారులు సులభంగా క్రెడిట్ పొందవచ్చు. ఈ కంపెనీ ఇటీవలే విలీనం అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరిం చడంతో పాటు టెక్నాలజీ వినియో గాన్ని పెంచా లని భావిస్తోంది. బెంగళూ రులో మొదటి శాఖ ఈ స్లైస్ అనుభ వాన్ని మరింత సులభతరం చేస్తుంది. విని యోగదారులు ఇప్పుడు డిజిటల్ బ్యాంక్ శాఖకు వెళ్లి, వేగవం తమైన సేవలను పొందవచ్చని స్లైస్ బ్యాంక్ తెలి పింది. ద్వారా డబ్బులు తీసుకోవచ్చు. డిపా జిట్ కూడా చేయవచ్చు. అంతే కాదండోయ్ దీని ద్వారా బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయడం, ఇతర బ్యాం కింగ్ సేవలను కూడా ఈ యూపీఐ ఆధారిత బ్రాం చులో పొందే అవకాశం ఉందని బ్యాంకు తెలిపింది.

# అయ్యో! జేబులో పేలిన సెల్ ఫోన్..



**రంగారెడ్డి జిల్లాలో** ఓ యువకుడికి భయంకర అనుభవం ఎదురైంది. సాంకేతిక పరికరాల వాడకం పెరిగిన ఈ యుగంలో, అప్రమత్తత లేని వినియోగం ఎలాంటి ప్రమాదాలకు దారితీస్తుందో మరోసారి ఈ ఘటన నిరూపించింది. అత్తాపూర్‌కు చెందిన శ్రీనివాస్ అనే యువకుడు, నడుచుకుంటూ వెళుతుండగా, అతని జేబులో ఉన్న స్మార్ట్ ఫోన్ అకస్మాత్తుగా పేలి మంటలు చెలరేగా యి. ఈ ఘటనలో అతడి కుడి తొడ భాగానికి తీవ్ర గాయాలయ్యాయి. వేడెక్కిన ఫోన్.. క్షణాల్లోనే మంటలు రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్‌కు చెందిన శ్రీనివాస్ అనే యువకుడు పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. రోజూలాగే తన స్మార్ట్‌ఫోన్‌ను ప్యాంటు జేబులో పెట్టుకుని పనికి వెళుతుండగా, ఫోన్ ఒక్కసారిగా తీవ్రంగా వేడెక్కింది. క్షణాల్లోనే దాని నుంచి మంటలు వ్యాపించి బట్టలకు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన శ్రీనివాస్ ఫోన్‌ను జేబులోంచి బయటకు తీసినప్పటికీ, అప్పటికే అతని తొడకు మంటలు తగిలి చర్మం కాలిపోయింది. స్థానికుల స్పందన.. ప్రాణాపాయం తప్పింది ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అతడిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తొడపై చర్మం కాలిపోయిందని , శ్రీనివాస్ వెంటనే స్పందించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని వైద్యులు తెలిపారు. కాస్త ఆలస్యమైతే గాయం కండరాల వరకు వెళ్లి ఉండేదని వారు వివరించారు. తరచుగా ఇలా ఎందుకు జరుగుతోంది? ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. మే నెలలో అన్నమయ్య జిల్లా రాయ చోటిలో ఓ బీటెక్ విద్యార్థి జేబులో ఫోన్ పేలి తీవ్రంగా గాయపడగా, ఉత్తరప్రదేశ్‌లోనూ ఓ యువకుడి ఐఫోన్ పేలింది. ఫోన్‌ను అతిగా ఛార్జింగ్ చేయడం, బ్యాటరీ దెబ్బతినడం వంటి కారణాల వల్లే పేలుళ్లు సంభవిస్తాయని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# సీఎం అభ్యర్థిగా ఎంపికైన హీరో విజయ్

**తమిళ సినీ** ప్రపంచంలో మేటి నటుడిగా గుర్తింపు పొందిన దళపతి విజయ్ , ఇప్పుడు తమిళనాడు తన దైన ముద్ర వేసేందుకు అడుగులు వేస్తున్నారు. ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన, తమిళగ వెట్రి కళగం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రజల ఆశీర్వాదంతో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ఆయన, ఇప్పుడు మరో కీలక మెట్టు ఎక్కారు. సీఎం అభ్యర్థిగా ఎంపిక 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన తమిళగ వెట్రి కళగం పార్టీ కీలక ప్రకటన చేసింది. ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ప్రజలపై నమ్మకంతో ముందుకు విజయ్ ఇప్పటికే రాజకీయాల్లోకి వచ్చిన తొలి దశలోనే ఓ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు-రాజకీయాలంటే సినిమాలు కాదు, ఇది ప్రజల జీవితాలతో నడిచే బాధ్యతాయుతమైన ప్రజల జీవితాలతో నడిచే ప్రయాణం అని చె ప్పారు. తనకు రాజకీయ అనుభవం లే కపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమమే ధ్యేయం ప్రజల సంక్షేమం కోసమే సంక్షే మమే ధ్యేయం ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీ యాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.



# పాశమైలారం ఫ్యాక్టరీ పేలుడులో 39కి చేరిన మృతుల సంఖ్య

**సంగారెడ్డి జిల్లా** పటాన్‌చెరు మండలం పాశమైలారం లోని సిగాచి ఇండస్ట్రీస్ లో జూన్ 30న జరిగిన ఘోర అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య రోజురోజుకీ పెరిగి పోతోంది. తాజా సమాచారం ప్రకారం, మృతుల సంఖ్య 39కి చేరింది. శుక్రవారం ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్ రావు అనే కార్మికుడు మృతిచెందడం ద్వారా ఈ సంఖ్య పెరిగింది. ఆయన మహారాష్ట్రకు చెందినవారని అధికారులు తెలిపారు. ప్రమాద స్థలంలో వాతావరణం విషాదభరితం: వేలిముద్రలు గల శవాలను సరిగా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 31 మృత దేహాలను గుర్తించామని, మరో తొమ్మిది మంది కార్మికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య తెలిపారు. సహాయక బృందాలు శిథిలాల నుంచి 20 అస్థిపంజర భాగాలను వెలికితీసి, డీఎన్ఏ గుర్తింపు కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు వెల్లడించారు. ఇప్పటికే 95 శాతం డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయిందని ఎస్పీ పరితోశ్ పంకజ్ చెప్పారు. ప్రభుత్వం స్పందన



-విచారణ దర్యాప్తు ముమ్మ రం: ఈ ఘోర ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిస్పందనతో వ్యవహరిస్తోంది. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని ఈ కమిటీ శుక్రవారం ప్రమాద స్థలాన్ని సందర్శించనుంది. ప్రమాదానికి గల కారణాలను అన్వేషించి, ఏడు రోజుల్లోగా ప్రాథమిక నివేదికనుసమర్పించనుంది. పరిశ్రమ యాజమాన్యం ప్రకటన: ప్రమాదంలో గాయపడిన 33 మందిలో 12 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని, వారికి తక్షణ సాయంగా రూ. 1 లక్ష చొప్పున అందించామని సిగాచి పరిశ్రమ యాజమాన్యం ప్రకటించింది. క్షతగాత్రులకు పూర్తి వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. జూన్ 30న టాబ్లెట్లు, క్యాప్సూల్స్ తయారీలో వాడే పౌడర్ తయారుచేసే ఈ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే.

# పరామర్శల పేరుతో జగన్ అరాచకం చేస్తున్నాడన్న మంత్రి పయ్యావుల

**ఆంధ్రప్రదేశ్** రాజకీయ వాతావరణంలో తారస్థాయికి చేరిన విమర్శలు మరింత ముదురుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరును తీవ్రంగా ఆక్షేపించారు. పరామర్శల పేరిట అస్థిరతకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న పయ్యావుల అనంతపురం జిల్లా ఉరవ కొండ మండలం మోపిడి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూగత ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పాఠశాల పిల్లల భోజనాల వరకు బకాయిలు పెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ఆ వ్యవస్థను గాడిన పెట్టి, ప్రజలకు ప్రశాంతత, అభివృద్ధి, భరోసా ఇచ్చే పాలన అందిస్తున్నాం" అని తెలిపారు. జగన్ తీరుపై తీవ్ర విమర్శలుపయ్యావుల ఆరోపించారంటే, జగన్ పరామర్శ పర్యటనలు అసలు దిశగా నడవడం లేదు. వాటి వెనుక రాజకీయ ఉద్దే శాలున్నాయని ఆయన వ్యాఖ్యానిం చారు. ఈ అభి వృద్ధిని అడ్డుకునేలా జగన్ వ్యవహ రిస్తున్నారని పయ్యావుల మండిపడ్డారు. పరామ ర్శల పేరుతో పర్యటిస్తూ, అసాంఘిక శక్తుల ను పెంచి పోషిస్తున్నారు. రప్ప రప్ప నరుకుతా మంటే మంచిదేగా అని వారిని వెనకేసుకొస్తున్నారు. ఆయన తీరు సమాజానికి ప్రమాదకరం" అని వ్యాఖ్యానించారు. జగన్ పోకడల పట్ల సమాజం లోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన ప్రజలకు సూచించారు. ఇంటింటి ప్రచారం - పాలన ఇంటింటి ప్రచారం - ప్రజల్లోకి పాలన ఈ కార్య క్రమంలో భాగంగా మంత్రి పయ్యావుల ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ కం పత్రాలను పంపిణీ చేశారు.




# 2029లో నా తడాఖా ఏంటో చూపిస్తా..

**ఆంధ్రప్రదేశ్** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మళ్లీ ఒకసారి తీవ్ర హెచ్చరికలతో వార్తల్లోకి ఎక్కారు. ఇటీవల ప్రకాశం జిల్లా మార్కాపురం లో ఏర్పాటు చేసిన రక్షిత తాగునీటి పథకం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. వైసీపీ నాయకుల తీరుపై గట్టిగా స్పందించిన పవన్, భయపెట్టే ప్రయత్నాలకు తలొగ్గేది లేదని తేల్చిచెప్పారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, రంపాలు తెస్తాం, కత్తులు కోస్తాం వంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం, గుండాయిజం చేయాలన్న ఆలోచనలు కనిపిస్తున్నాయని, సాభయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోం మార్కాపురంలో శుక్రవారం రూ.1,290 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న రక్షిత తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వైసీపీ నేతల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం 11 సీట్లు గెలిచిన మీకు మేం గౌరవం ఇస్తున్నాం. మా పాలనలో ఏమైనా తప్పులుంటే చెప్పండి, సరిచేసుకుంటాం. అంతేగానీ, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం" అని అన్నారు. గతంలో వైసీపీకి 151 సీట్లు వచ్చి, తాను రెండు చోట్లా ఓడిపోయినప్పుడే ధైర్యంగా నిలబడి పోరాడామని పవన్ గుర్తుచేశారు. అలాంటి మమ్మల్ని ఎదుర్కోవడానికి ఎంత ఆలోచించండి. ఇప్పుడు 2029లో మా అంతు చూస్తామంటున్నారు. అసలు అప్పటికి మీరెలా అధికారంలోకి వస్తారో మే మూ చూస్తాం" అంట విసిరారు. తనకు వైసీపీ లో ఏ ఒక్కరిపైనా వ్యక్తిగత కక్షలు లేవని, కానీ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

# స్వర్ణాంధ్ర 2047 లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**విజయనగరం :** స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం విజన్ ప్రణాళిక రూపొందించిందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళిక, పి.4 కార్యక్రమాలపై మంత్రులు వంగలపూడి అనిత , కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి వచ్చే ఐదేళ్లకు ఒక ప్రణాళిక, 2047 నాటికి మరో ప్రణాళిక 2047) రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇందుకోసం వ్యవసాయ, అనుబంధ రంగాలలో సాగులో లేకుండా ఉన్న భూములను గుర్తించి, ప్రత్యామ్నాయ పంటలు, అంతర పంటలు వేసి సాగును పెంచి, దిగుబడిని కూడా పెంచి, మార్కెటింగ్ కు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకోసం వ్యవసాయ, అనుబంధ శాఖలు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమగ్ర ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల కోసం కార్యాచరణ ప్రణాళికలు అవసరం జిల్లాకు వ్యవసాయాధారిత పరిశ్రమలు వచ్చేలా క్షేత్ర స్థాయిలో ప్లానింగ్ ఉండాలని, ప్రణాళి కలను కార్యాచంణలోకి తేవడం ముఖ్యమని మంత్రి తెలిపారు. ఎం.ఎస్. ఎం.ఈ, సెర్ఫ్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలకు ఎక్కువగా అవకాశం ఉందని, అందులో వాణిజ్య పంటలకు ఎక్కు వ గిరాకీ ఉంటుందని, ఈ పంటల పై ప్రభుత్వం స బ్సిడీ కూడా అందిస్తోందని, దీనిపై విస్తృత ప్రచారం జరగాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ మాపింగ్ క్రింద సహాయాన్ని అందిస్తోం దని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో మ్యాంగో క్లస్టర్ మాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్వీస్ సెక్టార్ క్రింద పర్యాటక రంగంలో సన్‌రే రిసార్ట్స్ 150 కోట్లతో, ఎయిర్ పోర్ట్ నందు జి.ఎం.ఆర్ వారు 150 కోట్లతో అదాని గ్రూప్ 100 కోట్లతో హోటళ్ళను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. అలాగే ఎకో టూరిజం క్రింద తాటిపూడి జలాశయంను అభివృద్ధి చేయడానికి 23 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ వెబ్సైట్లో పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. పి4 లో భాగంగా తాను ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లు జిల్లా ఇంచార్జ్ మంత్రి అనిత వెల్ల డించారు. పి4 అంటే ఆర్థిక అంశాలే కాదని, విద్య తదితర ఆర్థికేతర అంశాలలో కూడా సహాయ పడవచ్చునని తెలిపారు. జిల్లాలో 6700 బంగారు కుటుంబాలు ఉన్నాయని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ దత్తత తీసుకునేం దుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.





## ట్రినిడాడ్ టొబాగో చేరుకున్న ప్రధాని మోదీ

**భారత ప్రధానమంత్రి** నరేంద్ర మోదీ తన ఘనా పర్యటనను ముగించుకొని ట్రినిడాడ్ టొబాగో దేశానికి చేరుకున్నారు. పోర్ట్ ఆఫ్ స్పెయిన్ ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఆ దేశ ప్రధాని కమ్లా పర్సాద్ స్వయంగా ఘనంగా స్వాగతం పలికారు. దేశీయ సాంప్రదాయాలతో ఆయనకు ఘన ఆతిథ్యం అందించబడింది. ప్రధాని ఈరోజు మరియు రేపు అక్కడ పర్యటించనున్నారు. భారతట్రినిడాడ్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాన చర్చలు ఈ పర్యటనలో ప్రధాని మోదీ, ట్రినిడాడ్ టొబాగో ప్రెసిడెంట్ క్రిస్టిన్ కర్లా కంగలుతో సమావేశమవనున్నారు. ఇందులో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం, భారతీయ ప్రవాసుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరచే అవకాశంగా చూస్తున్నారు. భారత్, ట్రినిడాడ్ దేశాల మధ్య చరిత్రాత్మక, సాంస్కృతిక అనుబంధం ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత పెరిగింది.1999 తర్వాత ప్రధాని పర్యటన - చరిత్రలో మైలురాయి భారతదేశ ప్రధానమంత్రి ట్రినిడాడ్ టొబాగోను సందర్శించడం 1999 తర్వాత ఇది తొలిసారి. దాదాపు 25 ఏళ్ల విరామం తర్వాత ఈ పర్యటన జరగడం చరిత్రలో ఒక మైలురాయిగా భావించబడుతోంది. భారతీయ మూలాలు కలిగిన చాలా మంది ప్రజలు అక్కడ స్థిరపడి ఉండటంతో, ప్రధాని పర్యటనకు తీవ్ర ప్రాధాన్యతను కల్పిస్తున్నారు. అక్కడి ప్రవాస భారతీయులు మోదీ పర్యటనను ఎంతో ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు.

## స్టాక్ మార్కెట్ ఫ్లాట్‌గా ప్రారంభం



దేశీయ మార్కెట్లు ఈ వారం ఊగిసలాటలోనే కొనసాగుతున్నాయి.లాభాల్లో ప్రారంభమవుతూ ఆఖర్లో నష్టాల్లోకి జారుకుంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ శుక్రవారం సూచీలు ఫ్లాట్‌గా కదలాడుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 27 పాయింట్ల లాభంతో 83,269 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 8.6 పాయింట్ల లాభంతో 25,413 వద్ద ఉంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.36 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ట్రెంట్, టాటాస్టీల్, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, మారుతీ సుజుకీ స్టాక్స్ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. గురువారం అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్ సూచీలు మిశ్రమంగా కదలాడుతున్నాయి.

## అమెరికాలో బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు ఆమోదం



**218 ఓట్లతో బిల్లు** ఆమోదం అమెరికాలో బిగ్ బ్యూటిఫుల్ బిల్లు వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఎట్టకేలకు ఆ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అమెరికా ప్రతినిధుల సభ బిగ్ బ్యూటిఫుల్ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుకు అనుకూలంగా 218 మంది సభ్యులు ఓటు వేయగా.. 214 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ట్రంప్ కల సాకారం అయ్యింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. గురువారం అమెరికా ప్రతినిధుల సంభ బిగ్ బ్యూటిఫుల్ బిల్లును ప్రవేశపెట్టింది. ఆ తర్వాత దీనిపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. గురువారం ప్రతినిధుల సభలో బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత, దీనిపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో మైలురాయి ఓటింగ్ జరిగింది. మైనారిటీ నేత హాకీం జెఫ్రీస్ బిల్లుకు వ్యతిరేకంగా 8 గంటల పాటు ప్రసంగించారు. ఈ క్రమంలోనే ఓటింగ్ జరిగింది. బిల్లును సమర్థిస్తూ 218, వ్యతిరేకిస్తూ 214 ఓట్లు వచ్చాయి. కేవలం నాలుగు ఓట్ల తేడాతోనే బిల్లుకు ఆమోదం లభించింది. పన్నుల్లో కోతలు, ప్రభుత్వ వ్యయ నియంత్రణ ఈ బిల్లును ఇద్దరు రిపబ్లికన్లు కూడా వ్యతిరేకించారు. మరోవైపు ఈ బిల్లుకు వ్యతిరేకంగా సభ మైనార్టీ నేత హాకీం జెఫ్రీస్ 8 గంటల పాటు మాట్లాడారు. అంతకుముందే ఈ బిల్లుకు సెనెట్‌లో ఆమోదం పొందింది. ట్రంప్ సంతకంతో ఇది చట్టంగా మారనుంది. పన్నుల్లో కోతలు, వ్యయాన్ని నియంత్రించాలనే లక్ష్యాలతో ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్లును ట్రంప్ తీసుకొచ్చారు. విపక్ష డెమొక్రాట్లు ఈ బిల్లును తీవ్రంగా విమర్శిస్తూ, ఇది సామాన్య ప్రజలపై భారం పెడుతుందని, పన్ను మినహాయింపులు పెద్దలకే ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

## భారత్‌లో ఐఫోన్‌లు తయారు కాకుండా చైనా అడ్డుకట్ట

టెక్ దిగ్గజం ఆపిల్ కంపెనీ భారతదేశంలో ఐఫోన్ల తయారీని ప్రారంభిస్తుందని, ఐఫోన్లు ఇండియాలోనే తయారవుతాయనే వార్తలు వచ్చిన కొద్ది రోజులకే చైనా మళ్ళీ తన తెలివితేటలను ప్రదర్శించింది. ఆదిలోనే భారతదేశంలో జరగాల్సిన ఐఫోన్ తయారీకి డ్రాగన్ కంట్రీ అడ్డుకట్ట వేసింది. ఆపిల్ ప్రధాన తయారీదారు అయిన ఫాక్స్‌కాన్..భారతదేశంలోని దాని తయారీ కేంద్రాల నుండి 300 మందికి పైగా చైనీస్ నిపుణులు, ఇంజనీర్లను స్వదేశానికి రావాలని ఆదేశాలు ఇచ్చింది. భారతదేశంలో ఐఫోన్ 17 సిరీస్ ఉత్పత్తికి కంపెనీ సిద్ధమవుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. టెక్ నిపుణులు స్వదేశానికి రప్పించుకున్న చైనా భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తిని పెంచాలనే ఆపిల్ లక్ష్యం చైనా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను స్వదేశానికి రప్పించడం వల్ల ప్రభావితమవుతుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఈ ఇంజనీర్లను చైనాకు పంపడం ఐఫోన్ 17 ఉత్పత్తిని ప్రభావితం చేసే అవకాశం ఉందని పలు నివేదికలు చెబుతున్నాయి.ఈ పరిస్థితులు ఇలా ఉంటే భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తిని పెంచడానికి చైనా నుండి కీలకమైన పరికరాలను ఆపిల్ కంపెనీ దిగుమతి చేసుకోవాలి. ఐఫోన్ ఉత్పత్తిని అడుకోవడానికి చైనా వేసిన ఎత్తుగడ అయితే చైనా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ పరికరాలను చైనా నుండి బయటకు వెళ్లకుండా నిరోధించింది. వాటిని పోర్టులలో నిలిపివేసింది. ఈ రెండు కారణాలు భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తిని అడుకోవడానికి చైనా వేసిన ఎత్తుగడగా పలువురు భావిస్తున్నారు. ఫాక్స్‌కాన్ భారతదేశంలో ఆపిల్ యొక్క అతిపెద్ద కాంట్రాక్టర్. ఈ కంపెనీకి తమిళనాడులోనే కాకుండా బెంగళూరు, హైదరాబాద్‌లలో కూడా తయారీ ప్లాంట్లు ఉన్నాయి. ఫాక్స్‌కాన్ ఇటీవల భారతదేశంలో 1,000 మంది ఉద్యోగులను కొత్తగా నియమించుకుంది. దీనితో కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 40,000కి చేరుకుంది. చైనా ప్రభుత్వం తన సాంకేతిక నిపుణులను విదేశాల్లోని పోటీ తయారీ కేంద్రాలకు వలస వెళ్లడాన్ని నిశ్శబ్దంగా నియంత్రిస్తోంది.2026 నాటికి భారతదేశంలో అదనపు యుఎస్



బౌండ్ ఐఫోన్‌లను తయారు ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ చైనా నిపుణుల సామర్థ్యాలను పదే పదే ప్రశంసిస్తూ వస్తున్నారు. వారు ఖర్చు పరంగానే కాకుండా నాణ్యమైన ఉత్పత్తికి అవసరమైన ఖచ్చితత్వంలో అనుభవజ్ఞులని వివరించారు. ఈ విషయంలో చైనా నిపుణులను వెనక్కి పిలిపించాలనే నిర్ణయం భారతదేశంలో ఫాక్స్‌కాన్ నియమించిన సాంకేతిక నిపుణుల కొరతకు దారితీస్తుంది. భారతదేశంలో నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఐఫోన్ ప్లాంట్లు ప్రపంచ ఉత్పత్తిలో ఐదవ వంతు వాటాను కలిగి ఉన్నాయి.అమెరికా చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు ఇక ఫాక్స్‌కాన్, టాటా వంటి కంపెనీలు తమిళనాడులో తమ ఐఫోన్ తయారీ ప్లాంట్‌లను ఏర్పాటు చేశాయి. ఫాక్స్‌కాన్ చెన్నైలోని శ్రీపెరంబుదూర్‌లోని తన ప్లాంట్‌లో ఐఫోన్‌లను తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తుంది. అమెరికా చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల మధ్య బహుళజాతి కంపెనీలు తమ తయారీ స్థావరాలను భారతదేశంతో పాటుగా దక్షిణాసియా దేశాలకు మారుస్తున్నాయి. అయితే, ఈ సాంకేతిక పరిజ్ఞానాలకు చైనా ఆధిపత్యాన్ని నిరోధించడం ఈ విస్తరణ ప్రయత్నాలకు తీవ్రమైన సవాళ్లను ఎత్తి చూపుతోంది.

## క్వాడ్ స్టేట్మెంట్ పై కిమ్ ఫైర్

అమెరికాలో ఇటీవల జరిగిన క్వాడ్ దేశాల (అమెరికా, భారత్, జపాన్, ఆస్ట్రేలియా) విదేశాంగ మంత్రుల సమావేశంలో ఉత్తర కొరియా అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించాలి అనే అంశంపై సంయుక్త ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనలో ఉత్తర కొరియా తన అణ్వాయుధాలను వదులుకోవాలని, ఆ దేశం చేస్తున్న సైబర్ ముప్పు కూడా ప్రపంచానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనిపై ఉత్తర కొరియా ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. అసత్య ప్రచారం చేస్తోంది - రీదివితి ప్రకటన ఉత్తర కొరియా అధికార వార్తా సంస్థ రీదివితి విడుదల చేసిన ప్రకటనలో, తమ దేశంపై అమెరికా అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించింది. సైబర్ ముప్పు, హ్యాకింగ్ ప్రయత్నాలు అంటూ అమెరికా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమని పేర్కొంది. తమ రక్షణ అవసరాల కోసమే అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తూన్నామని, ఇవి ఒక దశలో కూడా ఉగ్రవాద ప్రయోజనాల కోసం ఉపయోగించబోమని పేర్కొంది.కిమ్ స్పష్టమైన సందేశం ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జాంగ్ ఉన్ ఈ



అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు రీదివితి నివేదించింది. తమ దేశ భద్రత కోసం అణ్వస్త్రాలు అవసరమని, వాటిని వదిలే ప్రసక్తే లేదని కిమ్ స్పష్టంగా ప్రకటించినట్లు తెలిపింది. ప్రపంచ మేధావులు, విశ్లేషకులు ఈ పరిస్థితిని అణు ఉద్రిక్తతల దిశగా మళ్లించే ప్రమాదంగా భావిస్తున్నారు. క్వాడ్ స్టేట్మెంట్‌కు కిమ్ తీవ్రంగా ప్రతిస్పందించడంతో ఆసియాపసిఫిక్ ప్రాంతంలో భవిష్యత్తులో మరింత ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం కనిపిస్తోంది.

## ముడిచమురు ధరలు తగ్గే సూచనలు!




ఈ ఏడాది డిసెంబరుకు బ్యారెల్ ముడిచమురు ధర 60 డాలర్ల దిగువకు చేరే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ అంచనా వేసింది. ప్రస్తుతం 70 డాలర్ల సమీపంలో ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా గిరాకీ మందకొడిగా ఉన్నా, ఉత్పత్తి పెంచాలని ఒపెక్+ దేశాలు నిర్ణయించడమే చమురు ధరల అదుపునకు కారణమని ఎస్ అండ్ పీ గ్లోబల్ కమొడిటీ ఇన్‌సైట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమాశిష్ దాస్ వెల్లడించారు. ఈ ఏడాది చివరకి బ్యారెల్ ముడిచమురు ధర 5560 డాలర్ల శ్రేణిలో కదలాడొచ్చని అంచనా వేశారు.ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో పాటు భౌగోళిక ఉద్రిక్తతలు పెచ్చరిల్లినా.. ఒపెక్ దేశాలు ఉత్పత్తి కోత ప్రకటించినా, బ్యారెల్ చమురు ధర 7075 డాలర్లకు చేరొచ్చని హెచ్చరించారు. ఈ ఏడాది ద్వితీయార్ధంలో భారత్‌లో చమురుకు గిరాకీ మెరుగ్గా ఉండొచ్చన్నారు. మన దేశ గిరాకీ రోజుకు 1.1 1.2 లక్షల బ్యారెళ్ల మేర పెరగొచ్చని అంచనా వేశారు.దేశీయ గిరాకీ పెరుగుదల అంచనా చమురు ధరల్లో కదలికలు ఇలా: 2022లో చమురు ధరలు క్షీణిస్తున్న నేపథ్యంలో, ఉత్పత్తి కోతను ఒపెక్+ దేశాలు ప్రారంభించాయి. నెలకు 2.2 మిలియన్ బ్యారెళ్ల మేర ఉత్పత్తి కోత విధిస్తూ అప్పట్లో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఈ ఏడాది ఏప్రిల్ ప్రారంభంలో ఒపెక్ దేశాలు నిర్ణయించాయి. ఫలితంగా బ్యారెల్ చమురు ధర 60 డాలర్ల దిగువకు చేరింది. తదుపరి ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో మళ్లీ 70 డాలర్ల వద్ద కదలాడుతోంది.గత కాల చరిత్ర - ధరల చలనాలు 2022లో ధరలు క్షీణించడంతో 2.2 మిలియన్ బ్యారెళ్ల ఉత్పత్తి కోతను ఒపెక్+ ప్రకటించింది. 2024లో ఒపెక్ ఈ కోతను తగ్గించి ఉత్పత్తి పెంచింది, అందువల్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. భౌగోళిక ఉద్రిక్తతల వల్ల ఈ మధ్య కాలంలో చమురు ధరలు తిరిగి 70 వద్ద ట్రేడవుతున్నాయి.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 94 మంది మృతి

హమాస్‌ను అంతం చేయాలనే లక్ష్యంతో గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తూనే ఉంది. కాల్పుల విరమణ ఒప్పందం జరిగే అవకాశం ఉందనే సంకేతం వచ్చినప్పుడు కూడా దాడులు జరుగుతుండటం కలకలం రేపుతోంది. గత 24 గంటల్లో ఇజ్రాయెల్ దాడుల వల్ల 94 మంది మృతి చెందారు. గాజా ఆరోగ్యశాఖ గురువారం ఈ విషయాన్ని ప్రకటించింది. మానవతా సాయం అందిస్తున్న పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన కాల్పుల్లోనే 45 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.24 గంటల్లో 94 మంది మృతి గత 24 గంటల్లో జరిగిన దాడుల్లో 94 మంది పాలస్తీనా వాసులు మృతి చెందారు. వీరిలో 45 మంది మానవతా సహాయం అందించే పంపిణీ కేంద్రాల వద్ద కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది. అంతర్జాతీయ మానవహిత సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, గాజాలో మానవతా సహాయం సరైన రీతిలో అందడం లేదని తీవ్రంగా విమర్శించింది. అలాగే, గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ కూడా సాయం సరైన పద్ధతిలో చేయడంలేదని



పేర్కొంది.ఇక బుధవారం గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్‌కు చెందిన ముగ్గురు మిలిటెంట్లు మృతి చెందారు. ఈ విషయాన్ని హమాస్ అధికారికంగా ప్రకటించింది. అయితే గాజాలో మానవతా సాయం కూడా సరిగా అందడం లేదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆరోపణలు చేసింది. మరోవైపు గాజా మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సాయాన్ని గురువారం కూడా ఆ సంస్థ తప్పుబట్టింది. గత నెలలో చూసుకుంటే 500 మంది గాజా వాసులు ఈ సాయం పంపిణీ కేంద్రాల వద్ద మరణించినట్లు పేర్కొంది.కాల్పుల విరమణ సంకేతాల మధ్య దాడులు కాల్పుల విరమణపై చర్చలు సాగుతున్నా కూడా ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతోఆందోళన వ్యక్తమవుతోంది. మానవహిత మార్గాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఈ దాడులు జరుగుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## వరల్డ్ పోలీస్ గేమ్స్‌లో విజయం

అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ప్రపంచ పోలీస్ మరియు ఫైర్ గేమ్స్ - 2025 పోటీల్లో తిరుమల తిరుపతి దేవస్థానంకి చెందిన సెక్యూరిటీ విభాగం అధికారులు అత్యద్భుత క్రీడా ప్రతిభను ప్రదర్శించి దేశానికి, సంస్థకు గర్వకారణంగా నిలిచారు.ఈ పోటీలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోలీస్, ఫైర్ సర్వీస్, కస్టమ్స్, జైలు సిబ్బంది వంటి ప్రజల రక్షణ కోసం పనిచేసే ఉద్యోగుల కోసం నిర్వహించబడతాయి. ప్రతి సంవత్సరం ఒక ప్రైవేట్ అంతర్జాతీయ వేదిక పై నిర్వహించబడే ఈ పోటీలు క్రీడా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, దేశాల మధ్య స్నేహబంధాలను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ ఈ పోటీల్లో టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు తమ వయో విభాగాల్లో అద్భుత విజయాలు నమోదు చేశారు. 45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో, టీటీడీకి చెందిన విజిలెన్స్ ఆఫీసర్ ఎ. సురేంద్ర గారు ప్రత్యర్థులను ఓడిస్తూ అద్భుత ఆటతీరు కనబరిచి స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. అత్యంత క్లిష్టమైన మ్యాచ్‌లను కూడా విశేష నైపుణ్యంతో ఎదుర్కొని విజయం సాధించడం ఆయన క్రీడా పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా చూపింది.ఇక 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో, టీటీడీకి చెందిన మరో విజిలెన్స్ అధికారి ఎన్.టి.వి. రామ్ కుమార్ గారు పోటీలో విశేషంగా రాణించి కాంస్య పతకాన్ని సాధించారు. ఆయన ఆటలోని చొరవ, మానసిక దృఢత్వం ప్రతిష్టాత్మక బహుమతిని గెలుచుకునేలా చేసింది. విజేతలను అభినందించారు వయసుతో సంబంధం లేకుండా ఆయన చూపిన ఆటతీరు యువ క్రీడాకారులకు టీటీడీ ఈవో జె.శ్యామలరావు అభినందించారు.యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలిచే విధంగా ఉంది ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమెరికాకు ఇరాన్ కఠిన షరతు - హామీ లేనిదే చర్చలే లేవు!

అమెరికాతో అణు ఒప్పందంపై చర్చలు పునఃప్రారంభించేందుకు ఇరాన్ ఒక కఠినమైన షరతు విధించింది. భవిష్యత్తులో తమ దేశంపై అమెరికా గానీ, ఇజ్రాయెల్ గానీ ఎలాంటి దాడులకు పాల్పడబోమని కచ్చితమైన హామీ ఇస్తేనే చర్చలు సాధ్యమవుతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత్ లోని ఇరాన్ రాయబారి ఇరాజ్ ఎలాహి ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం నుంచి అలాంటి విశ్వసనీయమైన హామీ లభించనంత వరకు చర్చలకు ఎలాంటి అర్థం ఉండదని ఆయన తేల్చిచెప్పారు.ఆపరేషన్ రైజింగ్ లయన్స్ గతంలో తమ అణు కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్స్ పేరుతో దాడులు చేసిందని ఇరాజ్ ఎలాహి గుర్తుచేశారు. ఈ దాడుల్లో తమ దేశం ఎంతోమంది శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, సైనిక అధికారులతో పాటు అమాయక పౌరులను కూడా కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేయని ఇజ్రాయెల్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని, అలాంటి దేశం తమపై దాడులు చేయడం సరికాదని ఆయన విమర్శించారు. ఇరాన్ వైఖరి - దౌత్యానికి తాము సిద్ధం చర్చలు జరుగుతున్న సమయంలోనే అమెరికాతో చేతులు కలిపి ఇజ్రాయెల్ ఈ దాడులకు పాల్పడటం దౌత్య ద్రోహమని ఆయన ఆరోపించారు. ఈ దాడులు ఐక్యరాజ్యసమితి చట్టాలను పూర్తిగా ఉల్లంఘించాయని అన్నారు. చరిత్రలో ఇరాన్ ఏ దేశం పైనా దాడి చేయలేదని, గాజా విషయంలో కూడా శాంతియుత వైఖరినే ప్రదర్శించిందని తెలిపారు. తాము ఎప్పుడూ



దౌత్యానికి సిద్ధంగానే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పౌరులు మృతి ఈ దాడుల్లో అనేక మంది శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పౌరులు మృతి చెందారు.ఇదంతా అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకం అని ఎలాహీ విమర్శించారు.ఇజ్రాయెల్ వద్ద అణ్వాయుధాలు ఉండడమే అన్యాయం?ఇజ్రాయెల్ ఒప్పందంపై సంతకం చేయకుండా అణ్వాయుధాలను కలిగి ఉండడం, మరియు అదే దేశం ఇరాన్‌పై దాడులు చేయడం అన్యాయం అని ఎలాహీ విమర్శించారు. చరిత్రలో ఇరాన్ ఎక్కడా ముందుగా దాడి చేయలేదని,గాజా విషయంలో కూడా తాము శాంతియుత వైఖరి పాటించామని స్పష్టం చేశారు.దౌత్యమే తమ మార్గం అని తేల్చి చెప్పారు.

## హిమాచల్‌లో వరద బీభత్సం: భారీగానే ప్రాణ, ఆస్తి నష్టం !


ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్నాయి. ఈ ప్రకృతి బీభత్సంలో ఇప్పటివరకు 37 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండి జిల్లా - అత్యంత తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతం ఈ విపత్తులో మండి జిల్లా అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. ముఖ్యంగా తునాగ్ సబ్‌డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు.250 రహదారులు మూసివేత, విద్యుత్, తాగునీటి వ్యవస్థలు రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, సిమ్లాలోనూ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. "భారీగా వర్షం



కురుస్తోంది. మా తరగతి గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. బట్టలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఇళ్ల దగ్గరే ఉండమని మా టీచర్లు చెబుతున్నారు. పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉంది" అని సిమ్లాకు చెందిన తనుజా ఠాకూర్ అనే విద్యార్థిని తన ఆవేదనను వ్యక్తం చేసింది.కేంద్రరాష్ట్ర బలగాలు సమన్వయంతో..రాష్ట్ర, కేంద్ర బలగాలు (ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్), పోలీసులు, హోంగార్డులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. 7వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

## ఖమ్మం-వరంగల్ హైవేపై రోడ్డు ప్రమాదం..ముగ్గురు మృతి

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంవరంగల్ జాతీయ రహదారి పై శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మరిపెడ మండలంలోని కుడియాతండా సమీపంలో ఈ విషాద ఘటన జరిగింది. ఎదురెదురుగా వేగంగా వస్తున్న రెండు భారీ లారీలు ఒకదానికొకటి ఢీకొని, మంటలు చెలరేగడంతో ముగ్గురు మృతి చెందారు.ప్రమాదం వివరాలు:ఖమ్మంవరంగల్ హైవేపై ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద తీవ్రతకు ఓ లారీ క్యాబిన్ లో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. దీంతో క్యాబిన్‌లో ఉన్న ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్ బయటకు వచ్చే అవకాశం లేక మంటల్లోనే కాలిపోయి ప్రాణాలు కోల్పోయారు.ఒకరి పరిస్థితి విషమం:ఈ ప్రమాదంలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా, స్థానికులు అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.సహాయక చర్యలు: ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం



అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు సహాయక చర్యలు చేపట్టి, తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తమిళనాడులోని అవడిలో కౌన్సిలర్ దారుణ హత్య

తమిళనాడులోని అవడిలో జరిగిన ఒక దారుణ ఘటన సంచలనం సృష్టించింది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఓ భర్త నడిరోడ్డుపైనే ఆమెను దారుణంగా హత్య చేశాడు. మృతురాలు స్థానిక కౌన్సిలర్ కావడంతో ఈ ఘటన మరింత చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే, అవడి జిల్లాకు చెందిన గోమతి, విదుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ తరఫున కౌన్సిలర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త స్టీఫెన్ రాజు. భార్యాభర్తల మధ్య అనుమానాలు, కలహాలు ఈ ఘోరానికి దారితీశాయి.అనుమానం పెరిగి.. దారుణ హత్యకు దారితీసిన ఘటన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తిరునిన్రావూర్ ప్రాంతంలోని జయరామ్ నగర్ వద్ద గోమతి మరో వ్యక్తితో మాట్లాడుతుండగా స్టీఫెన్ రాజుచూశాడు. ఇది చూసిన వెంటనే స్టీఫెన్ రాజుకు తీవ్ర ఆగ్రహం వచ్చింది. అప్పటికే తన భార్యపై అనుమానంతో ఉన్న స్టీఫెన్ రాజు, ఆమెను నిలదీశాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వాదన మరింత ముదిరి, భార్యకు వివాహేతర సంబంధం ఉందని స్టీఫెన్ రాజు ఆరోపించాడు. దీంతో గోమతి, స్టీఫెన్ రాజుల మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది.నడిరోడ్డుపై కత్తితో దాడి, కౌన్సిలర్ మృతి తీవ్ర ఆగ్రహానికి లోనైన స్టీఫెన్ రాజు, తన వెంట తెచ్చుకున్న కత్తితో గోమతిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. కత్తిపోట్లతో తీవ్ర రక్తస్రావం కావడంతో గోమతి అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. . తాను చేసిన నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, గోమతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం స్టీఫెన్ రాజును అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ హత్య వెనుక ఉన్న పూర్తి కారణాలను, స్టీఫెన్ రాజుకు ఏమైనా ఇతర సమస్యలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒక స్థానిక కౌన్సిలర్ ఇలా దారుణంగా హత్యకు గురికావడం తమిళనాడులో తీవ్ర కలకలం రేపింది.

వార్త

అనుభవించడం జరగగానే అది అనుభూతి అవుతుంది. అంటే గతానికి సంబంధించినది అయిపోతుంది. అది జ్ఞానం క్రింద చలామణి అవుతుంది..

- జిడ్డు కృష్ణమూర్తి

# ఫోకస్ వల్లే రికార్డు ఇన్నింగ్స్ సాధ్యమైంది: గిల్



**ఐపీఎల్ 2025 సీజన్** ముగిసిన తరువాత టెస్ట్ క్రికెట్‌పై పూర్తిగా దృష్టి కేంద్రీకరించటం ద్వారా తాను డబుల్ సెంచరీ సాధించగలిగానని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేర్కొన్నాడు. తాను కొన్ని కీలకమైన అంశాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టానని, టెస్ట్ ఫార్మాట్‌కు అవసరమైన ప్రిపరేషన్, మైండ్‌సెట్‌ను అభివృద్ధి చేసుకున్నానని ఆయన స్పష్టం చేశాడు.ఇంగ్లండ్ పర్యటన కోసం తాను మానసికంగా, శారీరకంగా ఎంతో కష్టపడ్డానని గిల్ వెల్లడించాడు.ఐపీఎల్ ముగిసిన వెంటనే నా దృష్టంతా టెస్ట్ క్రికెట్‌పై పెట్టాను. రోజూ లాంగ్ నెట్ సెషన్స్, స్టామినా బిల్డింగ్, బౌలర్లను ఎలా హ్యాండిల్ చేయాలి అనే దానిపై వ్యూహాత్మకంగా పనిచేశాను," అని గిల్ మీడియాతో పంచుకున్నాడు.ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీతో చెలరేగాడు.రెండో రోజు ఆట అనంతరం అధికారికి బ్రాడ్‌కాస్టర్‌తో తొలి టెస్ట్‌లో శతకం బాదిన గిల్ రెండో టెస్ట్‌లో ద్విశతకం సాధించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోర్ చేసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 20 ఓవర్లలో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా మహమ్మద్ సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను శుభ్‌మన్ గిల్ స్లిప్‌లో అద్భుతంగా అందుకున్నాడు.రెండో రోజు ఆట అనంతరం అధికారికి బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్, ఈ మ్యాచ్‌పై పట్టు బిగించామని చెప్పాడు. ఫీల్డింగ్ మెరుగ్గా చేస్తే ఈ మ్యాచ్‌లో విజయం సాధించవచ్చని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం మేం మంచి పొజిషన్‌లో ఉన్నాం. ఐపీఎల్ తర్వాత నేను టెస్ట్ క్రికెట్‌కు కావాల్సిన కొన్ని కీలకమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాను. నా ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది చాలా కష్టపడ్డాను. దానికి ఈ సిరీస్‌లో ప్రతిఫలం దక్కుతుంది. బ్యాటింగ్ చేసే సమయంలో వీలైనంత ఎక్కువ సేపు క్రీజులో నిలవాలని అనుకున్నాను. ఆటను ఆస్వాదించాలని భావించాను. దాంతోనే డబుల్ సెంచరీ సాధించగలిగాను. స్లిప్ క్యాచ్ అందుకోవడం సంతోషంగా ఉంది. ఎందుకంటే బ్యాటింగ్ కారణంగా గత రెండు రోజులుగా నేను స్లిప్ క్యాచ్‌లు ప్రాక్టీస్ చేయలేదు. అయినా క్యాచ్ అందుకున్నాను. నా ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. ఫీల్డింగ్ చాలా కీలకం. గత మ్యాచ్‌లో మేం వదిలేసిన క్యాచ్‌ల్లో సగం పట్టినా ఫలితం మరోలా ఉండేది. అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# కెప్టెన్సీ చేపట్టే అవకాశం నాకు ఇప్పుడు లేదు: జడేజా



**ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో** అద్భుత ప్రదర్శన చేసి భారత విజయానికి కీలకంగా నిలిచిన స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ప్రస్తుతం తన ఆటపైనే పూర్తి దృష్టి పెట్టాలని భావిస్తున్నారు. అయితే, రోహిత్ శర్మ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాక, జడేజా పేరు కెప్టెన్సీ లేదా వైస్‌కెప్టెన్సీ రేసులో పెద్దగా వినిపించలేదు. తాజాగా ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, కెప్టెన్సీ చేపట్టే అవకాశం తనకు ఇప్పుడు లేదని జడేజా స్పష్టం చేశారు.గిల్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, జడేజా 137 బంతుల్లో 89 పరుగులు చేసి భారత్‌ను పటిష్ట స్థితిలో నిలబెట్టాడు. 15 ఏళ్ల కెరీర్‌లో ఇది జడేజాకు మూడో ఇంగ్లాండ్ పర్యటన. ఈ సందర్భంగా కెప్టెన్సీ ఆశయం ఎప్పుడైనా ఉందా అని విలేకరులు ప్రశ్నించగా, రెండో రోజు ఆట ముగిసిన తర్వాత నవ్వుతూ,లేదు, ఆ సమయం ఇప్పుడు లేదు" అని బదులిచ్చారు.అదనపు బాధ్యతను పోస్ట్‌డే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ గురించి అడగ్గా, జడేజా ఇలా అన్నారు: నిజాయితీగా చెప్పాలంటే, అతను చాలా నమ్మకంగా ఉన్నాడు. కెప్టెన్‌గా ఉన్నాడని అతని బ్యాటింగ్‌లో అనిపించదు. అదనపు బాధ్యతను సమర్థవంతంగా మోస్తున్నాడు. ఈరోజు దురదృష్టవశాత్తు అవుటయ్యాడు తప్ప, ఈ ఇన్నింగ్స్‌లో అతను అవుట్ అవుతాడని నాకు అనిపించలేదు. చాలా బాగా ఆడాడు. మేము భాగస్వామ్యం గురించి మాట్లాడుకున్నాం - సుదీర్ఘ భాగస్వామ్యం చేసి, ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ ఉంటామని."పరుగులు చేసింది గిల్‌తో కలిసి జడేజా 203 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. అయితే, జోష్ టంగ్ వేసిన షార్ట్‌పిచ్ బంతిని పుల్ చేయబోయి జడేజా అవుటయ్యాడు. ఆ తర్వాత గిల్ (269) వాషింగ్టన్ సుందర్ (42)తో కలిసి 144 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్ 587 పరుగులు చేసింది.ప్రతిగా, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ చెలరేగిపోవడంతో ఇంగ్లండ్ ఒత్తిడికి గురైంది. బెన్ డకెట్ (0), ఆలీ పోప్ (0), జాక్ క్రాలీ (19)లను వీరు త్వరగా అవుట్ చేశారు. అయితే, జో రూట్, హ్యారీ బ్రూక్ అజేయంగా 52 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి రోజు చివరికి ఇంగ్లండ్‌ను 77/3 వద్ద నిలబెట్టారు. పెద్ద భాగస్వామ్యాలు మూడో రోజు ప్రణాళిక గురించి జడేజా మాట్లాడుతూ, మేము చాలా దూరం ఆలోచించడం లేదు. రేపు లంచ్‌కి ముందు 23 వికెట్లు తీయాలి. అలా చేస్తే, మేము కచ్చితంగా ఆటలో ముందుంటాము. గతంలో పెద్ద భాగస్వామ్యాలు ఉన్నా, మేము ఆట ను తేలికగా తీసుకోము. ఈరోజు ఉత్సాహంగా ఆడాము. భారతదేశానికి మంచి ఫలితం వస్తుందని ఆశిస్తున్నాము" అని చెప్పారు.ఒక లీడర్‌లా వ్యవహరిస్తూనే ఉంటాడు కెప్టెన్సీ విషయంలో జడేజా వినమ్రంగా స్పందించిన తీరు అభిమానులకు నచ్చినట్లే. ఈ మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని, ఆటపై ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. జడేజా ప్రస్తుతం తన కెరీర్ పీక్‌లో ఉన్నాడు. ఇంకా కొన్ని సంవత్సరాలు భారత్‌కు సేవలందించే స్థితిలో ఉన్నాడు. కెప్టెన్సీ వచ్చినా రాకపోయినా, జడేజా జట్టులో ఒక లీడర్ లా వ్యవహరిస్తూనే ఉంటాడు.అందుకే, జడేజా లాంటి ఆటగాడిని భారత్ జట్టులో ఉండడం అదృష్టం అని చెప్పొచ్చు. ఇకపై మ్యాచ్‌ల్లోనూ అతడి ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి.

# యూట్యూబ్‌లో దూసుకుపోతున్న హరిహర వీరమల్లు ట్రైలర్!




**హరిహర వీరమల్లు విడుదలకు** ముందే రికార్డుల సునామీ!పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ‘హరిహర వీరమల్లు చిత్రం విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ నెల 24న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, గురువారం విడుదల చేసిన ఈ చిత్ర ట్రైలర్, యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులను తిరగరాసి, సినీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. విడుదలైన కేవలం 24 గంటల్లోనే ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అసాధారణ, అద్భుతమైన స్పందన లభించింది. పవన్ కల్యాణ్ స్టైల్, డైలాగ్స్, మరియు ట్రైలర్‌లోని భారీ విజువల్స్ అభిమానులను, సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ రికార్డులు కేవలం పవన్ కల్యాణ్ స్టామినాకు, సినిమాపై ఉన్న అంచనాలకు నిదర్శనం అని చెప్పాలి. ట్రైలర్ సృష్టించిన సంచలన రికార్డులు ఒక్క తెలుగు వెర్షన్ ట్రైలరే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, టాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఇది కేవలం ఒక రికార్డు మాత్రమే కాదు, టాలీవుడ్ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఈ రికార్డు గతంలో వచ్చిన పెద్ద సినిమాల ట్రైలర్ రికార్డులను కూడా బద్దలు కొట్టడం విశేషం. ఇక అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్‌కు 24 గంటల్లోనే 61.7 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఈ అంకెలు సినిమాపై ఉన్న అంచనాలను, ప్రేక్షకుల ఆసక్తిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇది కేవలం ఒక రికార్డు మాత్రమే కాదని, భవిష్యత్తులో రాబోయే సినిమాలకు ఒక హెచ్చరిక అని కూడా చిత్రబృందం పేర్కొంది. ఈ స్థాయిలో అంచనాలు, రికార్డులు సినిమా విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద కూడా సంచలనాలు సృష్టించడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారీ తారాగణం, సాంకేతిక విలువలు చారిత్రక కథాంశంతో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తూ సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించగా, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేశారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సినిమాను విస్తృతంగా ప్రమోట్ చేస్తున్నారు. ఈ సినిమా పవన్ కల్యాణ్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# మళ్ళీ వాయిదా పడ్డ అనుష్క ఘాటీ సినిమా




**తెలుగు సినిమా ప్రియులకు,** ముఖ్యంగా అనుష్క శెట్టి అభిమానులకు ఒక నిరాశపరిచే వార్త. వారి అభిమాన తార అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ఘాటీ విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. గతంలో వేదం వంటి విజయవంతమైన, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలను మరింత పెంచుతూ, యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై ఆసక్తిని రేకెత్తించింది.ఘాట్టీ విడుదల ఆలస్యానికి కారణాలు ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేశారు. అప్పటికే సినిమాపై మంచి బజ్ ఏర్పడింది. కానీ, ఊహించని విధంగా షూటింగ్ ఆలస్యం కావడంతో, ఆ తేదికి సినిమా విడుదల సాధ్యం కాలేదు. దీంతో, అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. ఆ తర్వాత, మేకర్స్ తమ తదుపరి ప్రకటనలో, సినిమాను జులై 11న విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు. దీంతో, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. జులైలో సినిమా విడుదల ఖాయం అనుకున్నారు. కానీ, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తి కావడానికి సాధ్యపడదని తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఘాటీకి గ్రాఫిక్స్ వర్క్ చాలా కీలకం. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, అద్భుతమైన విజువల్స్ అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఆలస్యం జరుగుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.కొత్త విడుదల తేదీ, అభిమానుల నిరీక్షణ దీంతో, ఘాటీ విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని, దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతానికి, నిర్మాతలు సినిమాకు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ తేదీని ఖరారు చేస్తూ త్వరలోనే అధికారిక ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉంది. అనుష్క అభిమానులు ఘాటీ కోసం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అనుష్కను వెండితెరపై మళ్ళీ చూసేందుకు వారు ఉవ్విళ్లూరుతున్నారు. సినిమా నాణ్యత కోసం ఆలస్యం అవుతుంటే, అభిమానులు అర్థం చేసుకుంటారని, అయితే ఈ ఆలస్యాలు వారిలో కొంత అసహనాన్ని కూడా కలిగిస్తున్నాయని చెప్పాలి. ఏదేమైనా, సినిమా ఎప్పుడు విడుదలవుతుందో, అది ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# వరల్డ్ బాక్సింగ్ సెమీఫైనల్లో హితేశ్, సాక్షి దూకుడు



**కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న వరల్డ్** బాక్సింగ్ కప్ టోర్నమెంట్‌లో భారత బాక్సర్ల ప్రతిభ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతాపం చూపుతోంది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లలో భారత బాక్సర్లు హితేశ్ గులియా,సాక్షి విశేషంగా రాణించి సెమీఫైనల్‌కు అర్హత సాధించారు. వారి అద్భుత ప్రదర్శనతో భారత్‌కు రెండు కాంస్య పతకాలు ఖాయమయ్యాయి. పురుషుల 70 కిలోల క్వార్టర్స్ బౌట్‌లో హితేశ్ 50 తేడాతో అల్మాజ్ ఒర్జోబెకెవ్(కజకిస్థాన్)పై అద్భుత విజయం సాధించాడు.మొదట ఒత్తిడిగా అనిపించినా, హితేశ్ ప్రారంభం నుంచే హితేశ్ తన దూకుడు, ఫుట్‌వర్క్, పంచ్ సమర్థతతో ప్రత్యర్థిపై ఒత్తిడిని కొనసాగించాడు. ప్రత్యర్థి దేశం నుంచే ఈ టోర్నమెంట్ జరుగుతుండడం, ప్రేక్షకుల మద్దతు పూర్తిగా అల్మాజ్‌కు ఉండడంతో మొదట ఒత్తిడిగా అనిపించినా, హితేశ్ తన అనుభవంతో అదరగొట్టాడు. ముఖ్యంగా రెండో రౌండ్ నుంచి హితేశ్ గట్టి దెబ్బలతో ప్రత్యర్థిని వెనక్కి తిప్పేశాడు. చివరి రౌండ్‌లో క్లాస్ చూపిస్తూ 50తో అఖండ విజయం అందుకున్నాడు.ఆధిక్యంతో పాయింట్లు మరోవైపు మహిళల 54కిలోల క్వార్టర్స్‌లో సాక్షిబ్రెజిల్ బాక్సర్ తతియాన రెజినా డీ జీససస్ చాగస్‌పై అలవోక విజయం సాధించింది.దూకుడైన ఆరంభంతో ప్రత్యర్థిపై ఆధిపత్యం కనబరిచింది. ప్రతి రౌండ్‌లో స్పష్టమైన ఆధిక్యంతో పాయింట్లు సాధించిన ఆమె, గేమ్‌ను పూర్తి నియంత్రణలో ఉంచింది. ఆమె గెలుపుతో భారత్‌కు మరో కాంస్య పతకం ఖాయమైంది.టోర్నీ లో ఇప్పటికే మీనాక్షి(48కి), పూజారాణి (80కి), సంజు (60కి), అనామిక(51కి) పతకాలు ఖాయం చేసుకున్న సంగతి తెలిసిందే.ఈ విజయాలతో భారత్ ఖాతాలో ఇప్పటికే రెండు కాంస్య పతకాలు చేరాయి.

# పాకిస్తాన్‌కు మైక్రోసాఫ్ట్ బిగ్ షాక్.. అన్ని ఆఫీసులు బంద్





**ప్రముఖ టెక్ దిగ్గజం** మైక్రోసాఫ్ట్ సంస్థ పాకిస్తాన్ లో తన కార్యకలాపాలను క్లోజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 2000 సంవత్సరంలో పాకిస్తాన్ లో తన కార్యకలాపాలను ప్రారంభించిన మైక్రోసాఫ్ట్ జులై 3వ తేదీతో తన కార్యకలాపాలను పూర్తి చేసినట్లు సమాచారం. కేవలం 25 సంవత్సరాల పాటు పాకిస్తాన్‌లో మైక్రోసాఫ్ట్ తన సేవలను వినియోగించింది. అయితే ఈ విషయాన్ని మైక్రోసాఫ్ట్ కంపెనీ ఇంకా ప్రకటించలేదు. మాజీ ఉద్యోగి జావేద్ రెహ్మాన్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. 2000 నుంచి 2007 వరకు రెహ్మాన్ మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగం చేశారు. అయితే మైక్రోసాఫ్ట్ ఇప్పుడు పాకిస్తాన్‌లో తమ ఆర్థిక కలాపాలను ముగించడంతో మంచి పని చేసిందని టెక్ నిపుణులు అంటున్నారు. ఎందుకంటే పాక్‌లో ఎక్కువగా ప్రభుత్వాలు మారడం, శాంతి భద్రతలు లేకపోవడం, అస్థిర కరెన్సీ, అధిక పన్ను రేట్లు, వాణిజ్య విధానం వల్ల వెళ్లిపోవడమే మంచిదని అంటున్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దెబ్బతింది. 2024 ఆర్థిక సంవత్సరంలో పాకిస్తాన్ ఎగుమతులు దాదాపు 38.9 బిలియన్ల ఉండగా, దిగుమతులు 63.3 బిలియన్లకు చేరుకున్నాయి. దీనివల్ల 24.4 బిలియన్ల వాణిజ్య లోటు ఏర్పడింది. అయితే ఈ జూన్‌కి పాకిస్తాన్ సెంట్రల్ బ్యాంక్ విదేశీ మారక నిల్వలు 11.5 బిలియన్లకు తగ్గాయి. హార్డ్‌వేర్ దిగుమతుల కష్టాలు విదేశీ మారక నిల్వలు తగ్గిపోవడం వల్ల పాకిస్తాన్‌లోని కంపెనీలు హార్డ్‌వేర్ దిగుమతుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీని వలన కంపెనీలు అవసరమైన హార్డ్‌వేర్‌ను దిగుమతి చేసుకోవడానికి కష్టంగా ఉంది. భారత్‌తో కూడా పాక్ వాణిజ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అయితే మైక్రోసాఫ్ట్‌తో పాటు మిగతా కంపెనీలు కూడా పాకిస్తాన్‌ను విడిచి వెళ్లే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంటున్నారు. నిర్ధారిత వేతనాలు మరియు సంస్థతో గడిచిన అనుభవాలు కూడా ప్రశ్నార్థకంగా మారాయి. 2000 నుంచి 2007 వరకు మైక్రోసాఫ్ట్‌లో పనిచేసిన జావేద్ రెహ్మాన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది బయటకు వచ్చింది. మైక్రోసాఫ్ట్ ఈ నిర్ణయం నెగెటివ్ కాకుండా స్మార్ట్ మూవ్ అని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కొల్లాజెన్ తక్కువైతే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే?

**మన శరీరం అనేది అత్యంత సంక్లిష్టమైన** యంత్రం. ఇది అనేక రకాల ప్రోటీన్లపై ఆధారపడుతుంది. వాటిలో కొల్లాజెన్ ఒక ముఖ్యమైన ప్రోటీన్. ఇది చర్మం, ఎముకలు, కండరాలు, కీళ్ల మధ్య ఉన్న బంధక కణజాలం, జుట్టు, గోళ్లు వంటి వాటికి బలం, దృఢత్వం కల్పించే ప్రాథమిక నిర్మాణ పదార్థం. కొల్లాజెన్‌ను శరీరానికి జిగురు" అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇది శరీర భాగాలన్నింటినీ కలిపే పదార్థంగా పని చేస్తుంది.కొల్లాజెన్‌ను కోల్పోతుంది కానీ ఈ కొల్లాజెన్ స్థాయిలు వయస్సు పెరిగేకొద్దీ సహజంగా తగ్గిపోతాయి. సాధారణంగా 25 ఏళ్ల తర్వాత కొల్లాజెన్ ఉత్పత్తి 1.5 చొప్పున తగ్గడం మొదలవుతుంది. 40 ఏళ్లకు చేరేసరికి




శరీరం దాదాపు 30 కొల్లాజెన్‌ను కోల్పోతుంది. కానీ ఇప్పుడు జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, కాలుష్యం వంటి అంశాల వల్ల ఈ లోపం ఇంకా చిన్న వయసులోనే కనిపిస్తోంది. కొల్లాజెన్ లోపాన్ని గుర్తించకపోతే శరీరంలో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.



**చర్మ సంబంధిత సమస్యలు ముడతలు:** కొల్లాజెన్ తగ్గినప్పుడు చర్మం గట్టిగా ఉండలేక వదులుగా మారుతుంది. ఇది ముడతలుగా మారి వృద్ధాప్య ఛాయలను కలిగిస్తుంది.పొడిబారిన చర్మం: తక్కువ కొల్లాజెన్ ఉన్న చర్మం తేమ కోల్పోయి పొడిబారిపోతుంది. ఇది నిర్జీవంగా కనిపిస్తుంది.అలసిన ముఖం: కొల్లాజెన్ లోపంతో ముఖానికి అందం తగ్గి, అలసినట్లు, వృద్ధంగా కనిపించొచ్చు.నలుపు వలయాలు: కళ్ల చుట్టూ నలుపు వలయాలు ఏర్పడటం కూడా కొల్లాజెన్ లోపానికి సంకేతం.



**జుట్టు సమస్యలు జుట్టు రాలిపోవడం:** కొల్లాజెన్ శరీరంలోని కేశమూలాలను బలంగా ఉంచుతుంది. దాని లోపంతో జుట్టు నాసిరకంగా మారిత్వరగారాలిపోతుంది.చిట్లిపోవడం: జుట్టు తేమ కోల్పోయి చిట్లిపోతుంది. ఇది కొల్లాజెన్ తక్కువగా ఉండే మరో సూచన.జుట్టు మందంగా మారడం: కొల్లాజెన్ లోపంతో జుట్టు పెరగడంలో మందకూడుతుంది.



**కీళ్ల సంబంధిత సమస్యలు కీళ్ల నొప్పులు:** కొల్లాజెన్ లోపం కారణంగా జాయింట్లు తేమ కోల్పోయి, రాయిగా మారి నొప్పిని కలిగిస్తాయి.కీళ్ల కదలికలో ఇబ్బందులు: కొల్లాజెన్ తక్కువగా ఉండే కీళ్ల కు దృఢత్వం తగ్గిపోతుంది.ఆర్థ్రైటిస్ పుంజుకోవడం: కొల్లాజెన్ లోపం దీర్ఘకాలంలో ఆర్థ్రైటిస్ వంటి సమస్యలకు దారి తీస్తుంది.కండరాలు బలహీనత తక్కువ శక్తి: శరీర కండరాలకు కొల్లాజెన్ అవసరం. దాని లోపంతో శక్తి తక్కువగా అనిపిస్తుంది.నొప్పులు: వ్యాయామం చేసిన తరువాత ఎక్కువ నొప్పి ఉంటే అది కొల్లాజెన్ లోపానికి సంకేతం కావచ్చు.



**గోళ్లు, దంత సంబంధిత సమస్యలు విరిగిపోతున్న గోళ్లు:** కొల్లాజెన్ లోపం వల్ల గోళ్లు సన్నగా, బలహీనంగా మారతాయి. వేగంగా విరిగిపోవడం: గోళ్లు తక్కువ ఒత్తిడికే విరిగిపోతుంటే అది కొల్లాజెన్ తక్కువగానే సూచిస్తుంది.ఒడిదుడుకులు ఉన్న పళ్ళు: కొల్లాజెన్ లోపం వల్ల దంతాల చుట్టూ ఉన్న కణజాలం బలహీనపడి పళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది.



**గాయాలు త్వరగా నయమవకపోవడం గాయం మానడంలో ఆలస్యం:** కొల్లాజెన్ కణజాల పునరుద్ధరణకు అవసరం. దాని లోపంతో గాయాలు మానడంలో ఆలస్యం అవుతుంది.నలిగిన చర్మం: చిన్న గాయాలు సరిగా మానకపోవడం, మచ్చలు ఎక్కువగా రావడం వంటి సమస్యలు కూడా దీని లక్షణమే.కొల్లాజెన్ లోపానికి ప్రధాన కారణాలు వయస్సు పెరగడం,ఆహారంలో పోషకాల లోపం,ధూమపానం, మద్యం,అనియతమైన నిద్ర,ఒత్తిడి, సూర్యకాంతి కి ఎక్కువగా గురవడం,శారీరక శ్రమ లేకపోవడం,ఇన్‌ఫ్లమేటరీ వ్యాధులు కొల్లాజెన్ తక్కువైతే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే? కొల్లాజెన్ తక్కువైతే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే?

**కొల్లాజెన్ లోపాన్ని నివారించే చిట్కాలు :**విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి:నిమ్మకాయ, నారింజ, ఉసిరికాయ, జామపండు, బెర్రీలు ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు:గుడ్లు, మాంసం, చేపలు, సోయా, పాలు, పన్నీర్ అంత్యాక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారాలు:టమోటా, గ్రీన్ టీ, వెల్లుల్లి, బీట్‌రూట్. కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గితే చర్మం ఇలాస్టిసిటీ పలుచగా మార్పులు తరహా సొరలు ఉన్పెట్టవచ్చు .

**గమనిక:** ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు.కొల్లాజెన్ శరీరంలోని అనేక భాగాలకు మూలాధారం; తగినంత స్థాయిలో లేకపోతే చర్మం, జాయింట్లు, ఎముకలు, గుంట్ గురించి సమస్యలు ఎదురవుతాయి. ఒక వయోవృద్ధ హెచ్చు లేదా జీవనశైలి మార్పులు (పరుగు, అనారోగ్యకరమైన ఆహారం, గిజు ప్రవర్తన వంటి) దీనిని ప్రేరేపించవచ్చు. ముందే గుర్తించి ఆహారం మార్పులు (కోలాజెన్ సపోర్టింగ్ ఫుడ్‌లు), జీవనశైలి నియంత్రణ ద్వారా ఇది అధిగమించవచ్చు.ఇలాంటి సమస్యలను నివారించడానికి కొల్లాజెన్‌ను సహజంగా పెంచే ఆహారాలను తీసుకోవాలి. విటమిన్ సి, ప్రోటీన్, జెలటిన్, హాడ్వేర్ మాంసం వంటి పదార్థాలు కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. అలాగే హెల్తీ లైఫ్స్టైల్ పాటించడం ద్వారా కొల్లాజెన్ స్థాయిని సమతుల్యం చేసుకోవచ్చు.